3. ఇంధనాలు

జ్వాలనానికి పనికివచ్చే వస్తువులను ఇంధనాలు అందాం. మనం పొయిలోకి విసకలూ కట్టెలూ, బొగ్గులూ ఉపయోగిస్తాం. దీపాలూ, దివిటీలూ వెలిగించటానికి నెయ్యీ, నూనెలూ, నూనెలూ ఉపయోగిస్తాం ఇవన్నీ ప్రాణసంబంధమైనవే. వస్తువు పేడలో ఊక గాని ఎండుగడ్డి గాని చేర్చి విసకలు చేస్తాం. కట్టెలు మన ఎదుటవుండే పెట్టెనుంచి తయారు చేస్తాం. బొగ్గులుకూడ కట్టెలనుంచే వస్తాయి. నెయ్యీ మనుషులకు అవసరమైన ఆహారపదార్థం. శాస్త్రోక్తంగా తద్దినాలు పెట్టేటప్పుడూ, పెళ్ళిళ్ళు మొదలైనవి జరిపేటప్పుడూ అగ్ని చేసి అందులో నెయ్యి ఆహుతి చేయిస్తారు. నేతిచుక్క లేని కూడు తినేవాళ్ళుండగా నత్తిని యిలా వృథా చెయ్యటం దాన్లూ తప్పు. నేతిని దీపాలకు వాడకుండా తప్పే దీపాలకు మనం వాడే ఇతర తైలాలు నువ్వులూ, ఆముదాలూ మొదలైన గింజలనుండి వస్తాయి వీటిని మనం ఎండిస్తాం

రైలు యింజనులో వేసే కాక్షసిబొగ్గూ, కారులలోవాడే పెట్రోలు, మనం దీపాలకు వాడే కిరసనాయిలూ (మట్టి నూనె) కూడా ప్రాణిసంబంధమైనవే గాని అవి ఈ నాటి ప్రాణులనుంచి వచ్చినవి కావు. అశేషలక్షల సంవత్సరాల క్రితం భూమిపై వుండిన ఫెరాసుసనే జాతి చెట్టు భూగర్భంలో ఒత్తిడికీ వేడికీ గురిఅయి కాక్షసి బొగ్గుగా అయింది అలాగే పెట్రోలు, కిరసనాయిలు మొదలైనవి పురాతన ప్రాణుల నుంచి ఉత్పత్తి అయాయి వీటిని ఉత్పత్తిచేసే ప్రాణులు ఈనాడు లేవు గనుక భూమిలో పుడే ఈ ఇంధనాలు ఒకసారి అయిపోతే మరికావు. మనం ఇప్పుడు వాడుతున్నే ఇంధనాలకు ఎప్పటికీ కరువంటూ వస్తుంది. కాని పరిశ్రమలో భారీగా వాడే కాక్షసిబొగ్గు, పెట్రోలు మొదలైనవి ఎప్పటికైనా అయిపోయి తీరుతాయి ఎంతో శక్తినంతమైన యంత్రాలు నడపటానికీ, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చెయ్యటానికీ లోహపరిశ్రమలో ఇట్టిలో మండటానికీ ఈఇంధనాలు విరివిగా ఉపయోగపడుతున్నాయి ఈనాటి నాగరికత ఈ పరిశ్రమలపైనే ఆధారపడి ఉన్నది గనుక ఈ ఇంధనాలు ఖర్చయిన మాత్రాన నాగరికత కూడా అగిపోతుందా అని ఒకప్పుడు భయం వుంటూ వచ్చింది.

కాని యిటీవల మనిషికి ఒక కొత్తఇంధనం దొరికింది అది ప్రాణి సంబంధమైనది కాదు, ఖనిజ సంబంధమైనది దాన్నిపేరు యురేనియం. దీని నుంచి మనకు లభించేది అణుశక్తి

అణుశక్తిని తమకై తామే విడుదలయ్యేటట్లు "రేడియో" పదార్థాలు భూమిపైన కొన్ని వున్నాయి వీటిలో రేడియం, పొలోనియం అనేవి ఈ శతాబ్దారంభంలో కనిపెట్టబడ్డాయి ఈ రేడియో పదార్థాల పరమాణువులు అస్థిరమైనది అంటే తత్ అవి శిథిలమవుతూ ఉంటాయి అలా అవి శిథిలమయేటప్పుడు ఆ పరమాణువులలోనుంచి పరమాణువులకన్న కూడా చిన్నని కణాలూ కొంత శక్తి ప్రసారమూ వెలువడుతుంది.

యురేనియం అనే రేడియో పదార్థాన్ని శుద్ధిచేసి ఒకచోట పోగుపెట్టినట్టయితే తొద్దిసేపట్లో దానిలోనుంచి వెలువడే శక్తికి విచ్ఛిన్నం కావటం ద్వారా వెలువడేది దీని బాబులాటి అణుశక్తి మరొకటి వున్నది, అదేమిటంటే హైడ్రోజెన్ పరమాణువులు కలుసుకున్నప్పుడు వెలువడేశక్తి. అయితే హైడ్రోజెన్ పరమాణువు కలవటానికి (సంయోగం పొందటానికి) అపారమైన వేడి అవసరం ఆ వేడిని మొదటిరకం అణుశక్తి ద్వారా కలిగించవచ్చు,

సూర్యుడిలో వుండే వేడి ఈ రెండోరకం ఉత్పత్తి ద్వారానే కలుగుతున్నది సూర్యగోళంలో అంతులేని హైడ్రోజెన్ వాయువు వుండి, అక్కడి వేడికి దాని పరమాణువులు సంయోగ పొందుతూ అంతులేని వేడినీ కాంతినీ నిరవజల్లుచుంటే సూర్యగోళం అనేక వందలకోట్ల ఏండ్ల నుంచి అలాగే నిలిచి ప్రజ్వలించగలుగుతున్నది.

ఈ రకం అణుశక్తి ప్రస్తుతం మానవులు హైడ్రోజెన్ పరమాణువులు కలుసుకునేటట్టు చేయటానికి వీలుగా వుండేటట్టు కనుగొనలేదు. అయితే ఈ శక్తి మనిషి చేతిలో ఉండేవిధంగా ఉత్పత్తి చేయటానికిగాను రష్యా బ్రిటను దేశాలలో పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ శక్తిమూలపదార్థానికి ఆధ్యయనయినప్పుడు విద్యుచ్ఛక్తి ప్రపంచంలోని మూలలా పుష్కలంగా అందటమేగాక, కారుచౌకగాకూడా లభిస్తుంది ఆరోజు మానవజాతికి ఇంధనాల సమస్య పూర్తిగా తీరిపోతుంది అప్పుడు మనం వెనక్కి తిరిగి చూసుకుంటే మా నాన్నగారు ఈనాడు పెద్దపెద్ద రాజ్యాలు పడే పాట్లన్నీ హాస్యాస్పదంగా కనబడతాయి

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

అది పేలుతుంది గత ప్రపంచ యుద్ధం ఆఖరులో అమెరికా వాళ్ళు హిరోషిమా, నగసాకీ అనే రెండు జపాన్ నగరాలను రెండు అణుబాంబులతో ధ్వంసంచేశారు

యురేనియంతో బాటు థోరియం అన్న పదార్థంకూడా ఇంధనంగా పనికివస్తుంది వీటిని ఇంధనాలుగా వాడటంలో గల గొప్ప సౌకర్యాలేమంటే కొద్దిపాటి ఇంధనంకూడా చాలా కాలం వినియోగపడుతుంది, వీటినుంచి వచ్చినంత శక్తి ఇతర ఇంధనాలనుంచి సాధ్యంకాదు ఉదాహరణకు ఒక పౌను బరువుగల యురేనియం ఇచ్చే శక్తి రాక్షసి బొగ్గుతో సాధించాలంటే 1300 టన్నుల రాక్షసిబొగ్గు కావాలి బొగ్గుకూ పెట్రోలుకూ బదులుగా మనం యురేనియం ఉపయోగించి పైన్ట్రాస్టీమర్లూ, విమానాలూ నడిపినట్టయితే అవి తిరిగి ఇంధనం ఎక్కించుకోకుండా నెలలతరబడి ప్రయాణం చెయ్యకలవు

సాధారణంగా విద్యుచ్ఛక్తిని జలపాతశక్తినుంచిగాని, ఆవిరిశక్తినుంచిగాని ఉత్పత్తి చేసుకుంటున్నాం ఇప్పుడు అణుశక్తితోకూడా విద్యుచ్ఛక్తి పుట్టిస్తున్నారు అణు ఇంధనాలతో ఒక రియాక్టర్ తయారుచేస్తారు అందులో అపరిమితమైన వేడిఉత్పత్తి అవుతుంది దానితో నీటిని ఆవిరిగామార్చి, ఆ ఆవిరిశక్తితో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేస్తారు బొగ్గుగనులుగాని, జలపాతాలుగాని సమీపంలో లేని ప్రాంతాలలో ఇటువంటి విద్యుచ్ఛక్తి కేంద్రాలు చాలా ఉపయోగపడతాయి ముఖ్యముగా మన దేశానికి ఇవి చాలా సౌకర్యంగా ఉంటాయి

ఇంతవరకూ మనం అనుకున్న అణుశక్తి, పరమాణువులు భాంభుల ద్వారా మాత్రమే సృష్టిస్తున్నారు అయితే ఈ శక్తి మనిషి చెప్పుచేతిలో ఉండేవిధంగా ఉత్పత్తి చేయటానికిగాను రష్యా బ్రిటను దేశాలలో పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ శక్తిమూలపదార్థానికి ఆధ్యయనయినప్పుడు విద్యుచ్ఛక్తి ప్రపంచంలోని మూలలా పుష్కలంగా అందటమేగాక, కారుచౌకగాకూడా లభిస్తుంది ఆరోజు మానవజాతికి ఇంధనాల సమస్య పూర్తిగా తీరిపోతుంది అప్పుడు మనం వెనక్కి తిరిగి చూసుకుంటే మా నాన్నగారు ఈనాడు పెద్దపెద్ద రాజ్యాలు పడే పాట్లన్నీ హాస్యాస్పదంగా కనబడతాయి

ఆశ!

— కౌముది

గుండె గుండెకు వేడి వేడిగ
నిండి పల్లుల పాకలెన్నో!
ఎండిపోయిన ఆశ నను
పండిచు సమయము

రాక తప్పదు!
నాడు నాడుల చేతనత్వము
నిండి నైరాశ్యము నశించి
వాక వాడల తిరిగి
ఉత్సాహము నుమించును

మధువు లొలుకును!
కోణ కోణములందు సౌఖ్యం
నాటు శాలము రాకతప్పదు
స్వరస్వరమ్మున హర్ష సం
గీతము ధ్వనించుట

నగ్న సత్యము
కణ కణమ్మున నిండిపోయిన
రాక్షసత్వము పోక తప్పదు
స్తర స్తరమ్మున విస్తరించును
యిలా తలమున

మానవత్వము
అంతరాలు నశించి శాంతికి
మందిరమ్మాయి లోకమంతా
ముందుముందికి కందళించక
తప్ప వెన్నో

కల్పద్రుమాములు

పంతులయ్య పొడుం కాయ

"తంగిరాల"

ఒకానొక ఎల్లలోన
ఉండేదొక పాఠశాల
బక్కపంతు లొక్కడందు
పాఠాలను నేర్పుచుండు

రెండు పొడుం కాయలుండె
బడి పంతుల గారివద్ద -
గుండ్రందీ పలకలదీ,
గురువారం శనివారం,
గుండ్రందే తేసాను,
తక్కిన రోజు పంతు
తెస్తాకొక పలకలదే.

ఇంక రెండు రోజుల్లో
ఇన్స్పెక్టర్ వస్తాడని
ప్రశ్న లెన్నో వేస్తాడని,
ఎల్ల యందర్నీ
పంతులిలా హెచ్చరించె
"భూగోళం ప్రశ్నల్లో
భూమిలావుండటాడు
గుండ్రంగావున్న కూట
గుర్తేగా మీకంతా?

మరి, మీరీ విషయం
మరువకుండ ఉండే దుకు
పొడుం కాయ చూపెడతా
పొరపాటు పడేకు సుమా!"

* * *

పంతులయ్య అన్నట్టే
బళ్ళిన్స్పెక్టర్ వచ్చి
"భూమిఎలా ఉందోయ్" అని
బాలు నొకని ప్రశ్నించెను
బిక్కమొగంతో పంతుల
దిక్కుచూచె పిల్లవాడు,
జేబు నుండి పొడుంకాయ
పైకిలాగె పంతులయ్య
బురలోన మెరవు మెరసి
ఈర్వవాడు చెప్పాడిటు
ధీమాతో ధైర్యంతో,
"గురువారం, శనివారం
గుండ్రంగా వుండుభూమి'
మిగతా రోజులు చదునుగ
తీరివుండు నలుపలకలు!"

అయోమయం ఆవరించె
అయ్యవారి వదనంలో -
నలుపలకల పొడుంకాయ
కర్తించెను హస్తంలో!

శ్రమజీవి

—శ్రీ టి ఆర్ మోహన్‌రావు, గుంటూరు

గ్రంథావలోకన

(4 వ పేజీ తరువాయి)

పట్టిన కొత్తకూర్పులు వీనిలో వివరించబడ్డాయి

ఆంధ్ర భాషలో తెలుగు పల్లె వ్యవస్థ యాకేదనం 1946-52 ల మధ్య ఆంధ్రదేశం (తెలంగాణ, రాయలసీమ, కోస్తా ప్రాంతం) నిజాం బ్రిటిషు, కర్ణాటకాల పాలనలో ఉండగా పైన్యాల దుర్మార్గాలకు తల్లడిల్లిపోయింది ఆస్తులకు, ప్రాణాలకుకూడ రక్షణలేకుండిన ఆ ఆరేళ్ళ కాలంలో ఆంధ్రసాహిత్యంలో ఏవిధంగా ప్రతిబింబించిందో ఈ వ్యాసం చూడడం జరుగుతుంది ఆంధ్ర కవులలో అగ్రగణ్యులయిన శ్రీ శ్రీ, ఆరుద్ర, జాషువా మొదలగాని ఆ జ్ఞాత కవులవరకూ తమ ఆవేదనను వెలిబుచ్చిన రోజులూ, ధనిక వ్యక్తులపైన ఆగ్రహం రగిలించిన రోజులూ అని

శ్రీ బలరామమూర్తి గారి చారిత్ర వ్యాసాలను, శ్రీ పద్దుపాటి చంద్రశేఖరరావుగారి సాహిత్యక విమర్శలూ రచనలను పిస్కుతికథలను పడి పోతుంటాయి, పుస్తకాలలో పాఠకులు కందించిన విశాలాంధ్ర ప్రచురణాలయంవారు అభినందనీయులు

గొప్పవారి గోత్రాలు

రచన సాల్టికోవ్ షెడ్రిన్

అనువాదం ఆర్ కృష్ణమూర్తి

వెల రు 50 న పైసలు

విశాలాంధ్ర ప్రచురణాలయం,
విజయవాడ - 3

సాల్టికోవ్ షెడ్రిన్ రష్యన్ రచయితల్లో వ్యంగ్యోక్తికి పేరెన్నికగల వాడు

వ్యంగ్యోక్తి, వక్రోక్తి, అన్యాపదేశం, ధ్వని మొదలయినవానికి సాహిత్యంలో అంతరార్థాలు ప్రాముఖ్యంవుంది కాని మనుజులలో మాత్రం కక్షే సంధియుగాల్లో వానికి విశేషప్రాముఖ్యం ఏర్పడుతూంటుంది మనుజులలో వున్న అధికారవర్గం మూతపడగా అభివృద్ధి పొందుతున్న శక్తులను అణచడానికి పూనుకొంటుంది ఆ ప్రయత్నాలను ప్రతిఘటించడంలో ప్రజల సుత్తెజీతుల్ని చేయడానికీ, అభివృద్ధినిరోధకుల్ని అపహాస్యం పాలుచేసి తిరగతీయడానికీ ఈ అలంకారం సాహిత్యమాధ్యమాన్ని ధరించి ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుంది ఫ్యూడల్ సమాజం నుంచి పెట్టుబడిదారీ సమాజం, దాని నుంచి సోషలిస్టు సమాజమూ పరివర్తనపొందిన దశలలో యూరపీయులు సాహిత్యంలో వ్యంగ్యోక్తి (Satire) చాలా ప్రముఖ స్థానికి వచ్చింది తెలుగుదేశంలోకూడ వీరేశలింగం, చిలకమర్తి, పానుగంటి మొదలయినవారి ప్రహసనాలు, కవిత రచనలు నిర్వహించినపాత్ర తక్కువగ్గ రచనల ప్రాముఖ్యాన్ని నిరూపిస్తున్నది ఆంధ్ర ప్రజానీకాన్ని ఫ్యూడల్ సమాజపు ఆలోచనా ధోరణుల నుంచి మళ్ళించి, శాస్త్రీయ పంథాలో ఆలోచించేటట్లు చేయడానికి ఆ రచనలుచాల నోడ్డుడ్డాయి

అధికారుల దుండగీడు తనాన్నీ, వేతనానికతనాన్నీ, సామాన్య ప్రజల అమాయకత్వాన్నీ, సమాజంలో వారి ప్రాముఖ్యతనూ బహుముఖాల నిరూపిస్తూ షెడ్రిక్ గ్రాసిన ఈచిన్న కథల సంపుటి విజ్ఞాన దాయకమూ, సంతోషదాయకమూగావుంది

వ్యంగ్య రచనల్ని అనువదించడం ఒక కఠినమైన కార్యం శ్రీకృష్ణమూర్తిగారు ఈ కార్యాన్ని నిర్వహించ నంత నా నిర్వహించారు

మహీధర రామమోహనరావు

పిల్లలు పువ్వులు

రచన, బొమ్మలు: బుజ్జాయి

ప్రతులకు బుజ్జాయి పబ్లికేషన్స్, 82 రాజుగ్ స్ట్రీట్, మద్రాసు 17

వెల రు 1.25 న పైసలు

బాల సాహిత్యంలో బుజ్జాయి ప్రత్యేకస్థానం వుంది కథలు రాయడమూ, వాటికి బొమ్మలు వేయడమూ ఒక్కరిలో ఉండడం అరుదు ఈ రెండిటి తోడు ప్రచురించుకోగల శాక్తి కలిగివుండడం వల్లనే అచ్చు మచ్చటలు మరింత పెచ్చరిగట్టు వున్నాయి బుజ్జాయి ఇందులో రెండు కథల్ని సమకూర్చాడు మూలం అప్పారావైల్డు, హన్స్ క్రిస్టియన్ ఆండర్సన్ వీటికి దక్కినవిమర్శలు కలిగివున్నాయి కథలు 'అవకవకలా ఒక ఊర ఆ ఊరి బయట ఒక కొండ ఆ కొండలో ఒక గుహ ఆ గుహలో ఒక రాక్షసుడుండేవాడు 'వాడు పట్టి పిసిని గొట్టు ఒంటికాయ సొంటికొమ్ము ఎవరు పాడా కట్టేవాడు పిల్లల్ని పిచ్చ, వాళ్ళకి పిడి పెట్టేవాడు వాడు ఇంత తర్పణీగా సాగుతుంది రచన ఈ కథలకి తన్నె తెచ్చాయి బుజ్జాయి గంగు రంగులు బొమ్మలు ప్రతి పాపా కొని చదువుకు తిరిగి అందాల పెట్టి బొమ్మల కథల పుస్తకం ఇది

—నార్ల చిరంజీవి

పిల్లల కథ

ఉక్కుకవచం

—శ్రీ యం. గోపాలరెడ్డి

వీరమణిపురం మహారాజుకు రుద్రబాబుడు ఒక్కడే కొడుకు చిన్నప్పట్నుంచీ గారాబంగానే పెరిగాడు యౌవనస్వాగతానికి రుద్రబాబుడికి కళాకలాపాలంటే మక్కువ కలిగింది అభ్యాసం అతిశయ మీద అలిదంగ్రులు అనుభవి తీసుకుని దేశాటనానికి బయలు దేరాడు రెండు కుటుంబాల వరకూ తిరిగి అశ్వపురం చేరుకున్నాడు

అశ్వపురం మహారాజుకు ఇద్దరు పిల్లలే బాలుడు యౌవనం లో అందగత్తె వినయ విధేయురాలు గలిగిన యువతి అశ్వపురం చుట్టు ఎత్తైన దొంగలభయం చాలావుంది అశ్వపురానికి తూర్పు దిక్కున నల్లకొండ లున్నాయి ఆ కొండ గుహల్లోనే గజదొంగలు నివసిస్తుంటారని ప్రజలంతా అనుకుంటూవుంటారు ఆ గజదొంగలబద్ద ఒక పుస్తకవచం వుందనీ, ఆ పుస్తకకవచం రక్షణ కల్లనే వారు దొంగతనాలు చేయగలుగుతున్నారని ప్రజలు ఏకోపదంతులు పుట్టించారు దొంగలబారి నుండి ప్రజల్ని కాపాడాలనే పుద్దేశ్యంతో అశ్వపురం మహారాజు ఎంతో పైన్యాన్ని నల్లకొండలపైపు పంపాడు కాని పైనికులంతా దొంగల చేతుల్లో మరణించారు అశ్వపురం మహారాజు ఒక పుకారుని ఆలోచించాడు ఎవరైతే దొంగల కాపు పట్టి, దానితో పాటుగా దొంగలబద్దవుండే పుస్తక కవచాన్ని తీసుకొచ్చి మహారాజుకు అప్పచెప్పగలో వారికు తన కుమార్తె యోధనను యిచ్చి వివాహం చేస్తాను అని మహారాజు చాటింపు వేయించాడు కాని నల్లకొండలపైపు పోవడానికి ఎవ్వరూ సాహసించలేకపోయారు

రుద్రబాబుడు అశ్వపురం మహారాజు అనుమతి తీసుకుని నల్లకొండల పైపు పోసాగాడు గుర్రాన్ని పిమ్మట ఒక్కడెబ్బ కేకాడు గుర్రం ఒక్కసారి కెందుకొన్నట్టు పైకెత్తి కేకలు పడుగెత్త పారింది తన అలజడి తీసేసి, మూడు దేశంతో పోవడమే మంచిదని రుద్రబాబుడు నిర్ణయించుకున్నాడు గుర్రాన్ని ఒక చోట ఆపాడు గుర్రానికి వున్న నుంచి తీసి అందులోంచి విత్తనాలు చిన్నచిన్నగా తీసి ధరించాడు చెవులకు లావుపాటి పోగులు పెట్టుకున్నాడు చేతులకు తోలుతొడుగులు పెట్టుకున్నాడు తిన్న మంచె మోకాళ్ళవరకూ విరించి పట్టుకునేరీతిన అంతటా పల్లకంగు చేసుకుని అచ్చం దొంగలా తయారయ్యాడు రాజదుస్తులన్ని మంచిగా పెట్టుకుని బయలుదేరాడు అమిత వేగంగా స్వారీచేస్తూ, పొలిమేరాని కల్లా అశ్వపురం మహారాజు చెప్పిన నల్లకొండలు చేరుకున్నాడు గుర్రాన్ని రహస్యంగా ఒక గుహలో దాచి పెట్టాడు

క్రమంగా చీకటి పడసాగింది ఆకాశం నక్షత్రాలు అక్కడొకటీ, అక్కడొకటీ మిణుకుమిణుకు మంటున్నాయి కటికచీకటి దాపరించింది అ కొండలు మరీ నలుపు రుద్రబాబుడు ఆ కొండల్లో దొంగలనికాపు కన్నిస్తుందేమోనని వెదకసాగాడు ఎంత వెదికినా వెలుగుజాడ కన్పించలేదు. రుద్రబాబుడు ఒ చోట నిలకగా కూలబడి కొండుకున్నాడు ఆలోచించాడు ఒక పథకం కట్టింది మొలలోంచి కత్తిని చేతికి చిన్న గాయం చేసుకుని "అమ్మో చచ్చాను బాబోయ్" అటూ పెద్దగా అల్లకొండలు మారుమ్రోగేలా కేకలుపెట్టి లేచాడు ఎవరి నా పనుకున్నారేమోనని అటూ యిటూ చూశాడు ఎవ్వరూ వస్తున్నట్టు కన్పించలేదు, మళ్లీ యింకోసారి పెద్దగా అరిచాడు రుద్రబాబుడు నలుదిక్కులా చూడసాగాడు

కొండల్లోకి వస్తున్నట్టు రుద్రబాబుడు కిక్కిరిసిపోయాడు క్రిందపడి "అమ్మ అమ్మ" అటూ బాధ మూలుగుతూ దుర్మరణంగా దివిటీల వంటి రుద్రబాబుడి ముఖం పైన పడసాగింది

ఇద్దరు వ్యక్తులు రుద్రబాబుడి వద్దకొచ్చారు యిద్దరూ చేతుల్లోవున్న దివిటీలను క్రిందపెట్టి రుద్రబాబుడి వైపు చూశారు రుద్రబాబుడు కళ్లు మూసుకుని బాధగా మూలుగసాగాడు

"ఒరేయ్ పిడివైపు చూడు పిడి నేమం అదీ చూస్తే దొంగలా వున్నాడ్రా" అన్నాడు ఒకవ్యక్తి

"అవునురా దొరికే బరిపిడి బట్టలనిండా చేతులనిండా రక్తం కారుతుంటే" అన్నాడు రెండో వ్యక్తి

"ఏవడో కత్తితో పొడిచి పారిపోయి వుంటాడ్రా" అన్నాడు మొదటి వ్యక్తి "బాబూ, నరేష్ మన గుహకు తీసుకెళ్తే వారా సర్దార్‌కు చూపిద్దాం" అన్నాడు రెండోవ్యక్తి

"నీకేమన్నా పిచ్చా మనకు మొఖం తెలియనివాణ్ణి గుహకు తీసుకుపోతే సర్దార్ మహావీర్ వూరుకుంటాడా" అన్నాడు మొదటివ్యక్తి

మరుక్షణంలోపెట్టి రుద్రబాబుడు "సర్దార్ మహావీర్" అంటూ కలవరించసాగాడు

"అదుగో అటుచూడకు మన సర్దార్ పేరు కలవరిస్తున్నాడు" అంటూ వీడు మన సర్దార్‌వద్దకే రావాలనుకున్నట్టుంది దాన్లో ఎవరో పొడిచివుంటారు ఎదో తీసుకెడదాం మనగుహకు" అన్నాడు రెండోవ్యక్తి

మొదటివ్యక్తికూడా మెత్తబడ్డాడు ఇద్దరూ రుద్రబాబుణ్ణి మోసుకుంటూ గుహలోకి తీసుకెళ్ళారు

గుహలో కత్తికి పదునుపెట్టుకుంటున్న సర్దార్ మహావీర్ వ్రాత్తవ్యక్తిని చూడగానే నుండిపడుతూ చేతిలోవున్న కత్తిని కిందకి పైకి ఆడించేటట్టు చేశాడు

"ఎవరా ఈ కొత్త వెధవ" అటూ కోపంగా యిద్దరి అనుచరుల వైపు చూశాడు

"ఎవడో సర్దార్, అక్కడ బండ ప్రక్కన మీ పేరుపెట్టి కలవరిస్తున్నాడు అందుకే తీసుకొచ్చాం" అన్నారు యిద్దరూ భయం భయంగా ఒకరి ముఖంవైపు యింకొకరు చూడటం

"తెలివి తక్కువ వెధవలు - నా పేరు కలవరించిన వాణ్ణల్లా తీసుకు వస్తారన్నమాట" అంటూ రుద్రబాబుడి వైపు చూశాడు నేమం దొంగలకు కన్పించడంతట్లు శాంతించండి "సరే ముందు వీడి పుట్టు పూర్వోత్తరాలు చెప్పండి" అంటూ రుద్రబాబుడి చేతివైపు కర్కశంగా చూశాడు "అరెరే ఆ రక్తమంతా ఏంటి? మీ పనేనా" అంటూ సర్దార్ యిద్దరి అనుచరులవైపు చూశాడు "అక్కడ పనిలేదు సర్దార్, ఎవరో కొట్టారు" అని యిద్దరు అనుచరులూ సమాధానం చెప్పారు

రెండు మిషన్లోనే రుద్రబాబుడి కళ్ళకాలికి, బట్టలకూ పుట్టిన కళ్ళాన్ని కడిగారు రుద్రబాబుడు కళ్ళుమూసుకుని పిళ్ళకంఠానంగా కింద పడ్డాడు పెద్దగా కళ్ళుతెరిచి అశ్చర్యంతో "నేనెక్కడున్నాను" అంటూ గుహ నలుదిక్కులా చూడసాగాడు ఇంత సంభ్రమంగా గుహలో ప్రవేశించినందుకు రుద్రబాబుడికి ఆనందంగానే వుంది. "ఇది సర్దార్ మహావీర్‌గారి నివాసం అదిగో ఆయనే సర్దార్" అంటూ ఒక అనుచరుడు సర్దార్ మహావీర్ వైపు చూపాడు రుద్రబాబుడు రెండు క్షణాలు సర్దార్ ముఖంవైపు చూసి నమస్కారం చేశాడు. సర్దార్ "ఎవరా నీవు యిక్కడి కెందుకొచ్చావ్" అన్నాడు

(వంకా వుంది)

నిజం బాబాయ్

[4 వ పేజీ తరువాయి]

తొక్కేస్తా - అను బాబాయ్"

"పుకా! నీకిక్కడ ఈ మడెందు మరా? నా పొలం మద్యుంది కల్పుకుటాను - నా కిచ్చెయ్యాడుంరా - ఏదో ఒ ధరబేసి"

"నీ వలా అంటావుగాని నీకు తెలీదు - నాన్న ఈచేలో గింజలు తప్ప మరొకటి పుట్టదని అయినా ఆధ్యాలో కేసుంటే నీ కేమిటి బాబాయి నిశ్చింతగా వుండొచ్చు"

"అంతే లేరా! మధ్యలో వ్యూటే నాకేంటి బాధ!"

"సరి! మధ్యలో నీ దా అని ఆశేక్షతో ఆడి వదులు - నీతో ఏంబాధు దనిరా! అయితే రంగయ్యని చూసా నా మన్యాలో అక్కడ వాడు ఎంత తిప్పలు పెట్టుతున్నాడో నీకే తెల్సా!"

"అవును బాబాయి వాడెప్పుడూ అంతే! వాడిస్వార్థమేమిటో వాడే మిటో!"

"నిజం చెప్పావు! రాము! నాకు! చస్తున్నాగా వాడితో తేడ శే -ఆ! నన్ను నీతో ఏదో కృష్ణ పడ్డాడట"

"అవును బాబాయి రాత్రేవచ్చి నీతో చెప్పిదామనుకున్నా కాస్త బద్ధకించాను మెళకదేసు తినడానికి పెట్టుకోవాలంటాడుగాని - ప్రక్కన వాది పల్లపుదేసు ఇత్తులు చల్లకేదయ్యో! నీళ్ళిక్కడికే మళ్ళా రెడోపైపుపై నేసు ఆకలు పడుతుంటే వల్సాకేకదా! ఒక్కరోజు ఆగరా విత్తులు చల్లగానే నీళ్ళిస్తుతుందువంటే - నువ్వెప్పుడూ యిట్లాగనే అంటావు అంటూ నిరాదనలేని నాబాబాయిలు అన్నాడే! వాడికి పుట్టింటివాడి బాబాయ్ యెవరో బాగా యెక్కించాడు"

"ఇవ్వాళ కొత్తేమంది — నా డెప్పుడు చెప్పేదుమాటలు తిన లేదు దనుకు"

"అవును బాబాయి కల్లుకు వచ్చి పోతారని "పన్నయ్యా! ఇంటికి పోయి మాట్లాడుతుంటా" అని చేయి పట్టుకుంటే "అరెరో బేత్తో తోసాడా!" అని యిద్దరు లేచాడు ఏమైనా ఈసారి వీడంతు తేల్చుకో వల్సిందే!"

"దరిగిం కేదో జరిగిపోయింది ఇంకా ఎ మరొచ్చిన తగాయిదాలు చెప్పు"

"ఏమా! బాబాయి నువ్వన్నా చెప్పు - నేను చదువుకున్న వాడి కంత అక్కసుకేనిరి! ఇట్లాంటాడ్ని ఏమైనా 'నమలాడు'న గూడాడు"

"సరి! వాడెప్పుడూ అంతే! నువ్వుకూడ అలా వుక్రోశపడ్తే ఎలా?"

"అంతరేదు బాబాయి వాడ్కి సారి ఏమైనా కోర్టుక్కించాల్సిందే"

"వాడూ అదే అంటున్నాడని నన్నా"

"నిజం అనలు ప్రొద్దున్నే పోడా మనుకున్నాను గదుపుకేసుకు నీళ్ళిట్టా అని అగా - ప్రొద్దున్నే నీతో సంబచ్చానుకూడ - దబ్బేకున్నా నుర్దు కాదని"

"అదొకభాగ్యం కాని - ఎందు కొచ్చిన "

"కాదురేకాబాయి నిన్నాల్సింకే మధ్యాహ్నం నుంచి వెళ్ళ కోర్టులోనే వీడి సంగతి కనుక్కుంటూ ఎవడో పురాపెడ్తుంటే తియను తున్నాడుగా చూస్తా వాడి సంగతి"

"సరి! అనక్కి కచ్చి డబ్బు పట్టుకుపో - ఏతరటూ కాకుండా! అసలువాడికి తెలిసిరాకాలే చెప్పకు మాటలు విన్నకొద్దు ఎకళ్ళు కాను పడ్డాయి!"

"వెనక్కొచ్చిన రంగయ్య అన్నాడు, "నిజం బాబాయ్"

అధికారుల దుండగీడు తనాన్నీ, వేతనానికతనాన్నీ, సామాన్య ప్రజల అమాయకత్వాన్నీ, సమాజంలో వారి ప్రాముఖ్యతనూ బహుముఖాల నిరూపిస్తూ షెడ్రిక్ గ్రాసిన ఈచిన్న కథల సంపుటి విజ్ఞాన దాయకమూ, సంతోషదాయకమూగావుంది

వ్యంగ్య రచనల్ని అనువదించడం ఒక కఠినమైన కార్యం శ్రీకృష్ణమూర్తిగారు ఈ కార్యాన్ని నిర్వహించ నంత నా నిర్వహించారు

మహీధర రామమోహనరావు

ప్రభుత్వం వేతన సంఘం నియమించిందని విన్న పంతులు

వేతన సంఘం సిఫార్సులు విన్న పంతులను చూడాలంటే బొమ్మ తల్లక్రిందులుగా తిప్పండి

—ఎ నాగేశ్వరరావు, కారంపూడి